WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్థాయి రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
మంగళవారం 10 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# విప్లవ ధ్రువతార ఐలమ్మ



## రజాకార్లను తరిమికొట్టిన ధీరురాలు

## ప్రజాపోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన యోధురాలు

## నేడు ఐలమ్మ 39వ వర్ధంతి

8లో

*ప్రస్తుత వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ-సాయిలు దంపతులకు నాల్గవ సంతానంగా ఐలమ్మ జన్మించింది. జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మకు బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు సోమయ్య, లచ్చయ్య, ముత్తిలింగయ్య ,లక్ష్మీనర్సయ్య, ఉప్పలయ్య, కుమార్తె సోమనర్సమ్మ జన్మించింది.*




# నగరాభివృద్ధికి రూ. 4,200 కోట్లు కేటాయించాలి

## మేయర్ గుండు సుధారాణి

## హైదరాబాద్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరు

**వరంగల్, సెప్టెంబర్ 9**

వరంగల్ నగరాభివృద్ధికి 16వ ఆర్థిక సంఘం నుంచి రూ. 4,200 కోట్లు కేటాయించాలని మేయర్ గుండు సుధారాణి కోరారు. సోమవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద పనగారియా అధ్యక్షతన జరిగిన సమావేశానికి మేయర్ హాజరయ్యారు. వరంగల్ నగర చారిత్రక నేపథ్యంతో పాటు - మిగతా3లో

# విప్లవ ధ్రువతార ఐలమ్మ

పాలకుర్తి, సెప్టెంబర్ 9 : మెరిసే విప్లవ ధ్రువతార.. దొ రల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత.. ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజ యం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది.

**చాకలి ఐలమ్మ పోరాట నేపథ్యం :**

ప్రస్తుత వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ–సాయిలు దంపతులకు నాల్గవ సంతానంగా ఐలమ్మ జన్మించింది. జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మకు బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు సోమయ్య, లచ్చయ్య, ముత్తిలింగయ్య ,లక్ష్మీనర్సయ్య, ఉప్పలయ్య, కుమార్తె సోమనర్సమ్మ జన్మించింది.

కాగా, 1921లో తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణే ధ్యేయంగా ప్రారంభమైన ఆంధ్రజన సంఘం మారిన పరిస్థితుల కారణంగా రాజకీయ స్వరూపాన్ని సంతరించుకుంది. 1944లో భువనగిరి మహాసభ నాటికి కమ్యూనిస్టుల ప్రాబల్యంతో భూమి, భుక్తి కోసం పోరాటాలు మొదలయ్యాయి. ఈ మహాసభతో ఉత్తేజం పొందిన ఐలమ్మ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా చేరి చురుగ్గా పనిచేసింది.

పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి దొరల నుంచి భూములు కౌలుకు తీసుకొని పండించిన పంట పొలాలపై విస్నూరు దేశ్‌ముఖ్ కిరాయి గూండాలు దాడులు నిర్వహించి ధాన్యాన్ని స్వాధీన పరుచుకున్న క్రమంలో ఆంధ్ర మహాజన సభ కార్యకర్తలు ఐలమ్మకు అండగా నిలిచారు. కిరాయి రౌడీలను తరిమి కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. ఈ నేపథ్యంలో రజాకార్లు ఐలమ్మ ఇంటిని తగులబెట్టి ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఆమె కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈ క్రమంలోనే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బీజం పడగా, పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యంతో పాటు 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారు. ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది అమరులు కాగా, మొత్తంగా 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. చివరకు 1985 సెప్టెంబర్ 10న ఐలమ్మ అనారోగ్యంతో తుది శ్వాస విడిచింది. కాగా, పాలకుర్తిలో ఐలమ్మ స్మారక భవనాన్ని ప్రజలిచ్చిన విరాళంతో సీపీఎం పార్టీ నిర్మించగా, అది నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంది. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబర్ 10న పాలకుర్తిలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ ఆవిష్కరించారు.

# సర్కారు మెడలు వంచుతాం

**పూర్తిస్థాయి రుణ మాఫీ అయ్యే వరకు వదలం**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం**



**జనగామ :** రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పూర్తిస్థాయి రుణ మాఫీ అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేది లేదని, పెద్ద ఎత్తున ఉద్యమించి సర్కారు మెడలు వంచుతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ కాని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సోమవారం జనగామ కలెక్టరేట్‌కు వచ్చి పాలకుర్తి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చే యాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్ పనులు వెంటనే చేపట్టాలని ప్రజావాణికి హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల ఇంజినీరింగ్ అధికారులను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీ పథకం సంపూర్ణమంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఏ ఊర్లోనైనా వంద శాతం రుణమాఫీ అయ్యిందా..? దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో ఇప్పటి వరకు 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. మిగిలిన 60 శాతం మంది రైతులు అయోమయం, ఆందోళనలో ఉన్నారని.. ఇప్పటికే సిద్దిపేట జిల్లాలో రుణమాఫీ కాని రైతు ఆత్మహత్య చేసుకున్నాడని దయాకర్‌రావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రైతులనే కాదు, దేవుళ్లను కూడా మోసం చేసి దైవ ద్రోహానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు.. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదు.. అన్నీ రాసిపెడుతున్నాం.. నాలుగేళ్లకు మళ్లీ మేం వస్తాం.. చట్ట ప్రకారం వ్యవహరించాలని అధికారులు, పోలీసులను ఎర్రబెల్లి హెచ్చరించారు. కేసీఆర్ సర్కారు హయాంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకలకు పెంచే పనులకు శంకుస్థాపన చేశామని, నేటి వరకు ప్రారంభించలేదన్నారు. సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి, వల్మిడి సీతారామస్వామి దేవస్థానం, బమ్మెర పోతన ప్రాంగణాలను టూరిజం సర్క్యూట్‌గా ఏర్పాటు చేస్తూ భక్తులు, ప్రజలకు వసతి కల్పించేందుకు టూరిజం హోటల్‌కు రూ.25 కోట్లు మం జూరు చేసి శంకుస్థాపన చేసినా నేటి వరకు పనులు మొదలు పెట్టలేదన్నారు. బమ్మెరలోని పోతన ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 14 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టినా ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. కొడకండ్లలో పద్మశాలీల జీవనోపాధి కోసం రూ. 61 కోట్లతో మినీ టెక్స్‌టైల్ పార్ మంజూరు చేసి శంకుస్థాపన చేశామని, ఇప్పటికీ పనులు ప్రారంభించలేదన్నారు.

అంతేకాకుండా పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంతోపాటు కూలిపోయిన ఇండ్ల బాధితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఆయా మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో ఎన్‌డీఎఫ్, సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ కింద మంజూరైన పనులను వెంటనే చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు అందజేసిన వినతి పత్రంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు.

## నగరాభివృద్ధికి రూ. 4,200 కోట్లు కేటాయించాలి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ తర్వాత విద్య, పారిశ్రామిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న తీరుపై వివరించారు. ప్రజల ఆరోగ్యం, అవసరాలకు అనుగుణంగా నగరంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 4 వేల కోట్ల అంచనాలతో డీపీఆర్ రూపొందించామని సమావేశంలో తెలిపారు. ఏడాదికి రూ. వెయ్యి కోట్ల చొప్పున కావాలని కోరారు. నగరంలో ప్రతిరోజూ వెలువడే 450 మెట్రిక్ టన్నుల చెత్త, 4 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాల సమర్థ నిర్వహణ కోసం బయో మైనింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రూ 100 కోట్లు అవసరమని చెప్పారు. జీఐఎస్ (జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ సిస్టం) ఏర్పాటుకు రూ.100 కోట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణకు రూ. 100 కోట్లు కేటాయించాలని మేయర్ చైర్మన్‌కు లిఖితపూర్వకంగా విన్నవించారు. గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.

## రోగమొకటి.. మందొకటి..

**ఆర్ఎంపీ వైద్యం వికటించి మహిళ మృతి**

**ఓవర్ డోస్ మందులే కారణమని తేల్చిన ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య**

**ఆర్ఎంపీకి షోకాజ్ నోటీసులు అందజేత**



**ములుగురూరల్ :** ఛాతి నొప్పి రావడంతో ఓ మహిళ ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా.. జ్వరానికి సంబంధించిన చికిత్స అందించాడు. ఓవర్ డోస్‌తో మందులు ఇవ్వడంతో ఆమె మృతి చెందింది. ఈ ఘటన ములుగు జిల్లా ములుగు మండలం అబ్బాపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు మహిళ విషజ్వరంతో మృతి చెందినట్లు ప్రచారం జరగగా సోమవారం డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య గ్రామానికి ప్రత్యేక వైద్య బృందాన్ని పంపించి మృతురాలి బంధువుల నుంచి వివరాలు సేకరించారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పోలవేని లావణ్య (34) రెండు రోజుల క్రితం ఛాతినొప్పితో ములుగులోని ఆర్ఎంపీ దవాఖానను సంప్రదించింది. అక్కడి వైద్యుడు ప్రిస్క్రిప్షన్‌లో ఛాతినొప్పి అని రాసి, ఎక్స్‌రే, ఈసీజీ లాంటి పరీక్షలు చేయకుండానే గ్లూకోజులు, అధిక మోతాదులో యాంటీ బయాటిక్స్, పారాసిటమాల్ ఇంజక్షన్లు ఇచ్చి పంపించగా లావణ్య మృతి చెందింది. ములుగులోని సదరు ఆర్ఎంపీ సంతోష్ క్లినిక్‌ను తనిఖీ చేయగా ఈ విషయం బయటకు వచ్చినట్లు డీఎంహెచ్‌వో అప్పయ్య తెలిపారు. సదరు ఆర్ఎంపీకి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని, ఎక్కువ మోతాదులో యాంటీబయాటిక్స్ ఇస్తున్నట్లు గ్రహించి అతనికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. లావణ్య విషజ్వరంతో మృతి చెందలేదని, గుండెనొప్పిగా వైద్య బృందం నిర్ధారించిందని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసే వైద్యం చేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు. తమ ప్రాథమిక విచారణను నివేదిక రూపంలో కలెక్టర్‌తో పాటు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. మృతురాలి ఇద్దరు కుమారులకు సైతం తమ బృందం పరీక్షలు చేసిందన్నారు. ఈ తనిఖీల్లో డాక్టర్లు రణధీర్, ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా, మృతిరాలి భర్త రవి గతేడాది మృతి చెందగా, అప్పటి నుంచి లావణ్య కూలీ పనులు చేస్తూ ఇద్దరు కుమారులను పోషిస్తున్నది. ఇప్పుడు ఆమె మృతితో వారు అనాథలుగా మారారు.

## తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక కాళోజీ



**ఇనుగుర్తి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో కాళోజీ నారాయణరావు 110 జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి మాట్లాడుతూ పుట్టక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అంటూ ఎలుగెత్తి చాటిన మహాకవి తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి,అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి.అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని నిజాంకు వ్యతిరేకంగా తీవ్ర స్వరంతో కవితలు రాసి,నిజాం దుష్కృత్యాల్ని తన సహజ శైలిల తూర్పారబట్టిండని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మాజీ ఎంపీటీసీలు పింగిలి రజిత శ్రీనివాస్,మలోతు మంజుల మంగ్యానాయక్,టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బెతమల్ల చంద్రయ్య,కార్యదర్శి గండు నాగన్న,అంబేద్కర్ సంఘం నాయకులు గుజ్జునూరి వెంకన్న,పప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 'కుడా' మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్ పై కేసు నమోదు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**
కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) మాజీ డైరెక్టర్,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అనుచరుడు మోడెం ప్రవీణ్ పై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే మోడెం ప్రవీణ్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన రాంబాబు అనే వ్యక్తికి వరంగల్ తూర్పులో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జవాన్ గా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఐదు లక్షల రూపాయలు తీసుకుని మోసం చేసినట్లు బాధితుడు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇటు ఉద్యోగం రాకపోయేసరికి మోస పోయానని గ్రహించిన బాధితుడు రాంబాబు, ప్రవీణ్ ను నా డబ్బులు నాకు ఇవ్వు అని అడిగినందుకు, ప్రవీణ్ తనను చంపుతానని బెదిరింపులకు గురి చేసి దుర్భాషలాడాడని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు భారత న్యాయ సంహిత(బి ఎన్ ఎస్) సెక్షన్ల 318(4) 115(2), 296, 351(2) కింద కేసు నమోదు చేసిన మిల్స్ కాలనీ పోలీసులు తెలిపారు.

# కలెక్టరేట్లో కాళోజీ జయంతి వేడుకలు






**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**
ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు 110వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాళోజీ నారాయణ రావు "పుట్టుక నీది, చావు నీది...బతుకు అంతా సమాజానిది" అని వారు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ఒక్క వ్యక్తి మంచిచెడులను గుర్తించేది వారి వారి పనులే అని వారు చెప్పిన మాటలు మన విధి నిర్వహణకు చాలా దగ్గరగా ఉంటాయని, కాళోజీ నారాయణ రావు అంతటి గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందుటకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు, పీవీ నరసింహారావు లాంటి గొప్ప వ్యక్తికి దిశ నిర్దేశం చేసి వారి రాజకీయ ప్రస్థానంలో వెన్నంటి ఉన్న గొప్ప వ్యక్తి కాళోజీ అని గుర్తు చేశారు. తెలుగు భాషకు చేసిన సేవలు మరువలేనివని, తెలుగు భాష సంస్కృతిని పెంపొందించుటకు చేసిన కృషి ఫలితంగా వారి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఉమా రాణి కాళోజీ రాసిన పుస్తకాలు, వారి జీవన విధానం గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు.

## తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాకవి కాళోజి

-తహసిల్దార్ సత్యనారాయణ



**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:**
తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాకవి కాళోజీ సత్యనారాయణరావు అని తహసిల్దార్ సత్యనారాయణ కొనియాడారు. సోమవారం కాళోజి 110 వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది సమైక్యాంధ్ర పాలకుల పెత్తందారి నిరంకుశ పోకడల కు ఎదిరించి తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఊదిన దిక్కర స్వరం ప్రజాకవి కాళోజీ అన్నారు. ఆయన స్ఫూర్తిని పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్ఐ శరత్ కుమార్, ఆర్ ఐ రమేష్, అచ్చారావు రికార్డ్ అసిస్టెంట్ సత్యం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సాంస్కృతిక సేన, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 110వ జయంతిని, తెలంగాణ మాండలిక భాష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు, సకల కళా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గద్దం సుధాకర్ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్ వద్ద పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో గద్దం సుధాకర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ తన రచనలతో తెలంగాణ యాస భాష అస్థిత్వాన్ని ముందుకు తీసుకుపోయి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిని అందించాడు. కాళోజీ స్ఫూర్తితో తెలంగాణలో ఎంతో మంది రచయితలుగా, కవులుగా పుట్టుకొచ్చారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో కవులు, కళాకారులపై కాళోజీ ప్రభావం చాల వుంది. ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో కళాకారుల పాత్ర చాల గొప్పది. కళాకారుల ఆట పాట లేని వేదిక ఆనాడు లేదు. యావత్ తెలంగాణ ప్రజానీకం కళాకారులతో ప్రభావితం అయి తెలంగాణ ఉద్యమం వైపు రావడం, ఉద్యమం చేయడం జరిగింది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేవలం కొంతమంది కళాకారులకి ఉద్యోగం కల్పించి అర్హులైన చాల మంది కళాకారులకి గత కేసీఆర్ ప్రభుత్వం అన్యాయం చేసింది. చాలామంది కళాకారుల బతుకులను ప్రశ్నర్థకం చేసారని ఈ సందర్భంగా వాపోయారు. ఇప్పటి ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగం కలిపించి ఆదుకోవాలని కళాకారులకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ కోరారు. కార్యక్రమంలో సీనియర్ కళాకారులు లింగాల ఇమ్మానియేల్, పోలేపాక యాదగిరి ప్రసాద్, గుడికందుల క్రాంతి కుమార్, పాలాటి రాజు, పాలాటి రమేష్, వైద్యుల రజితరెడ్డి, కూనమళ్ళ నర్సింహా స్వామి, కట్టయ్య, మైదం సుహాసిని, రజనీకాంత్ తదితర కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా జాటోత్ హరీష్ నాయక్

**కేసముద్రం ,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

వరద బాధితులకు అండగా కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ నిలిచారు. సోమవారం వరద బాధితులకు జాటోత్ హరీష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి 15 కేజీల బియ్యాన్ని 110 కుటుంబాలకు స్థానిక తహసిల్దార్ తాల్లూరి దామోదర్ ఎస్సై మురళీధర్ రాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు అండగా ఉండడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోతున్న బాధితులకు చేయూత అందించడం గొప్ప విషయమని మండల వ్యాప్తంగా హరీష్ నాయక్ సేవలు మరింత వ్యాప్తి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్,



పోలేపాక నాగరాజు, మిట్ట గడుపుల జలేందర్, శోభన్, బద్య ,సోమారపు మదర్ ,లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి నారాయణరావు చరిత్ర నేటి తరానికి ఆదర్శం.

**- టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

**- విద్యుత్ భవన్లో కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళి**

**హన్మకొండ,సెప్టెంబర్09(ప్రజా జ్యోతి):**

కాళోజి నారాయణరావు నేటి తరానికి ఆదర్శం అని టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజా కవి కాళోజి నారాయణరావు 110 వ జయంతిని హనుమకొండ నక్కల గుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఇంఛార్జ్ డైరెక్టర్లు బి. అశోక్ కుమార్, టి.సదర్ లాల్ , వి. తిరుపతి రెడ్డి లతో కలిసి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం సి.ఎం.డి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించారన్నారు . తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో ప్రస్ఫుటంగా కనబడతాయని అన్నారు . తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష , తెలంగాణ బాస, యాసలోనే జీవన విధానం ఉన్నదని తెలిపారు. మాండలిక భాష గొప్పదనాన్ని చాటిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడుతారు అన్నారు. 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందారు అని అన్నారు. ప్రజా హక్కుల



కోసం పరితపించి పోరాటమే తన ఊపిరిగా జీవిత ప్రస్థానాన్ని తుది వరకు కొనసాగించిన ప్రజాకవి కాళోజి అని అన్నారు. ఆయన చరిత్ర నేటి తరానికి ఆదర్శం అని అన్నారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని చెబుతూ తన అక్షరాయుధాలను సంధించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీవీవో బి .జనార్ధన్ , సి.జి.ఎంలు కె.తిరుమల్ రావు, రాజుచౌహాన్, కె.కిషన్, రవీంద్రనాథ్ , అశోక్ , బికంసింగ్ గార్లు , జి.ఎంలు మాధవరావు, మల్లికార్జున్ , దేవేందర్, నాగప్రసాద్, వేణుబాబు, అన్నపూర్ణ , కంపెనీ సెక్రటరీ కె .వెంకటేశం, ఇంజనీర్స్, అకౌంట్స్, పి అండ్ జి ఉద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాం నగర్ లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

వరంగల్ నగరం శంభునిపేట పరిధి శ్రీరామ్ నగర్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా 'శ్రీ కాణిపాకం' గణపతి మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేసి పూజలు జరుపుతున్నారు. సోమవారం ఉదయం విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో శంభునిపేట కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కర్నె రవీందర్, శ్రీరామ్ నగర్ కాలని గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు రామకృష్ణ, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనాథ్, రాజు, వినయ్, భవిత్, ధీరజ్, ఆదిత్య, మహేష్, సాయిరాం, కార్తీక్, ఖదీర్ మరియు కాలనివాసులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# మూడవ రోజు పత్రులతో గణపయ్యకు పూజలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 9.**

జి.ఎం.ఆర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది .దీనిలో భాగంగా మూడవ రోజున గణనాథునికి వివిధ రకాల పత్రులైన మారేడు, నేరేడు ,గరక ,రేగు సీతాఫలం ,ఎలుక పత్రులతో నిండుగా గణపయ్యను పూజించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో గారపాటి సుజాత బాబురావు, గారపాటి సుప్రజ రవిచందర్ ,పొన్నగంటి శ్రీ కల రవి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు స్వామి వారి యొక్క తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. అలాగే సాయంకాలం పూజా సమయం అనంతరం స్వామివారి మండపం నందు జ్యోతులప్రజ్వలనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో విగ్రహ దాత తిరుపతి, కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, ,దుర్గారావు ,గురువయ్య ,రామస్వామి,సదానందం, రమేష్ ,క్రాంతి మరియు భక్తులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 27 వేల ఆర్థిక సహాయం



**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :**

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన చిలకల రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నెక్స్ట్ జనరేషన్ యూత్ సభ్యులు సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ పగడ సానుభూతి తెలియజేసి 27 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మోరే రాజన్న మోర శీను కూరాకుల రాజు గంగాడ సుధాకర్ రెడ్డి బొడిగె కుమారస్వామి కోసరికట్లన్న కూరాకుల సంతోష పోలేపల్లి అశోక్ బోయిన్ లింగన్న బల్ల రమేష్ షిట్టల సంజీవయ్య బోయగాని సాంబయ్య పెద్దిరెడ్డి రగోతం రెడ్డి ముక్క శ్రీధర్ బత్తిని కుమార్ డాక్టర్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ఇనుగుర్తి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**



తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా ఇటీవలే ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను ఇనుగుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్ లో సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్ ఖాన్,ఎస్టీ సెల్ నాయకులు జాటోత్ రాంజీ,పబ్బ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను కలిసిన రేషన్ డీలర్లు

**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:**

మండలానికి నూతన తహసిల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ ను సోమవారం రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి నెల రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, మండల రెవెన్యూ గిర్దావర్ శరత్ కుమార్, ఆర్ ఐ రమేష్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామల మల్లయ్య, రఘుపాల బాపూరావు, కాంబత్తుల ప్రకాశం, ముక్క కృష్ణమూర్తి, రాజకొమురయ్య, మల్లయ్య, అశోక్, అమరేందర్ రెడ్డి, సుధాకర్, కుమారస్వామి, చరణ్ పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి



**మొగులపల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, పెద్ద కోమటీపల్లి మాజీ సర్పంచ్ మంద సునీల్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా..పుష్పగుచ్ఛం అందించి..శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి పున్నం చందర్ రావు మాట్లాడారు. ఎంతో క్రమశిక్షణతో..పార్టీ పట్ల విధేయతను చూపుతూ..పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం ఆయనను టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు.

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**టేకుమట్ల సెప్టెంబర్ 09 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన పైడిపెల్లి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పదవ తరగతి మిత్రులు సంపత్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి మిత్రులు కన్నూరిరమేష్, పైడిపెల్లితిరుపతి, బి నవీన్,లక్ష్మణ్, ఆకునూరిసతీష్ ,ఈర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ కు లేదు

**మొగులపల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి :**



నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..కాంగ్రెస్, సిపిఐ, వైసీపీ, టీడీపీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని రాజకీయాలను భ్రష్టు పట్టించిందని కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్ష హోదాలో ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై కేసీఆర్ తన వైఖరి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లాకు పతకాలు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 09, ప్రజా జ్యోతి.**



సెప్టెంబర్ 8వ తేది ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రాజేంద్రప్రసాద్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికో చెందిన షావలీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గోని పలు విభాగాలలో పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్ మాదాసి) సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కటాస్ విభాగంలో ఎం విధిష దేవి, టి హరిణి బంగారు పతకాలు, శ్రీనిత్య, శ్రీవైష్ణవి వెండి పతకాలు, సహృతి, మదీహ ఆనం, నితిన్ రజిత పతకాలు, స్పారింగ్ విభాగంలో ఎం విధ్వన్, ఆరాధ్య బంగారు పతకాలు, శ్రీవైష్ణవి వెండి, శ్రీనిత్య, మదీహ ఆనం రజిత పతకాలు అదేవిధంగా వెపన్ కటాస్ లో శ్రీనిత్య బంగారు, నితిన్, హరిణి వెండి పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను, సీనియర్ ఇన్స్ట్రక్టర్ గోసిక అశోక్ లను సీనియర్ మాస్టర్ లు పులిపాక మోహన్, సంతోష్, రవి, నాగలక్ష్మి లు ప్రత్యేకంగా అభినందించి పతకాలు అందజేసినట్లు ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# చాపర్తి కుమార్ గాడ్సే ఆమరణ నిరాహారదీక్ష

**- సంఘీభావం తెలిపిన రజక సంఘం నాయకులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ రిజర్వేషన్ల కోసం ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చాపర్తి కుమార్ గాడ్సే గత పదహారు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడు. సోమవారం వరంగల్ రజక సంఘం నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే ను పరామర్శించి దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం రజక కుల పెద్దలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ కామారెడ్డి బహిరంగ సభలో మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ చేపట్టి, చట్ట సభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. ఇప్పుడు గెలిచిన తర్వాత వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీని రేవంత్ సర్కారు విస్మరించిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాన్ని నెరవేర్చి బీసీ ల ఆత్మ గౌరవం కాపాడాలని అన్నారు. ఇట్టి హామీని ప్రకటించి చాపర్తి కుమార్ గాడ్సే నిరాహార దీక్షను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. రజక సంఘం నాయకులు కత్తెరపెల్లి వేణు మాట్లాడుతూ రజక ఫెడరేషన్ కు చైర్మన్ ను వెంటనే నియమించి నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డా. కేడల ప్రసాద్, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నల్లతీగల రాజయ్య, రజక కుల సంఘం నాయకులు మునుకుంట్ల ఆగయ్య, కత్తెర పెల్లి వేణు, పున్నం వెంకటేష్, కందుల రవి తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు భౌబోయ్..కుక్కలు..!

**-ఏ గల్లీలో చూసిన దజన్ల కొద్ది తిరుగుతున్న కుక్కలు**
**-భయం గుప్పెట్లో మండలంలోని ప్రజలు**
**-స్కూల్ విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం**
**-వీధి కుక్కలను బంధించి..ప్రజలకు రక్షణ కల్పించాలి**

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో వీధి కుక్కలు ఏ గల్లీలో చూసిన దజన్లకొద్దీ కలియ తిరుగుతూ, స్వైరవిహారం చేస్తున్నాయని, బాటసారులను, బైకర్లను, ఆయా గ్రామాల ప్రజలను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అదేవిధంగా ఒంటరిగా కనిపించిన వ్యక్తులను, స్కూల్ పిల్లలను తరుముతూ..ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. పలుమార్లు ముకుమ్మడిగా దాడులు చేస్తూ..భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. స్కూల్ కు వెళ్లే విద్యార్థులు వీటిని చూసి స్కూల్ కు వెళ్లడానికి జంతుతున్నారు. బాల బడికి వెళ్లే చిన్నారులకు వీటి వల్ల ప్రమాదం పొంచి ఉంది. వీధి కుక్కలు రాష్ట్రంలో అనేకచోట్ల పసిపిల్లలను పొట్టనపెట్టుకున్న సంఘటనలను గుర్తు చేసుకుంటే పసిపిల్లల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ వీధి కుక్కలు ఎప్పుడు ఎవరిని కబలిస్తాయోనని పసిపిల్లల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విచ్చలవిడిగా సంచరిస్తున్న ఈ వీధి కుక్కలను ఇలాగే వదిలేస్తే భారీ మూల్యాన్ని చెల్లించుకోవలసి వస్తుందని, ఎవరికి ఏ హాని జరగకముందే వీటిని బంధించి ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా మండలంలోని ప్రజలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# జన్మ నాదది బ్రతుకంతా దేశానిది

**-తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని కాంక్షించిన కాళోజీ.:వేముల సాంబయ్య గౌడ్.**

**-నా గొడవ రచనతో జీవితాన్ని సమాజానికి పంచిన కాళోజీ మహనీయుడు**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**




నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు ఇంచార్జ్ కమిషనర్ ఈ.జోనః ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ జన్మ నాది బ్రతుకంతా దేశానికి అని చెప్పి చాటిచెప్పిన మహాకవి డాక్టర్ కాళోజి నారాయణరావు అని అన్నారు. కాలోజీ నారాయణరావు నిరంతరం పేద ప్రజల పక్షాన గలమెత్తి అణి జీవితం గుర్తైన తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాంక్ష కోసం పాటుపడ్డాడని తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని 50 సంవత్సరాల క్రితమే కోరుకున్న మహనీయుడని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గలమెత్తి కలం కదిపిన మహాకవి డాక్టర్ కాలోజి నారాయణరావుని కొనియాడారు వారి జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ రాజేష్ కుమార్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ ఐ జూలూరు కావ్య, అకౌంటెంట్ రజిని, సీనియర్ అసిస్టెంట్ కొట్టే భారతి, మేనేజర్ ఎర్రం రమేష్, బిల్ కలెక్టర్లు ఇలాసరపు నరేందర్, చంద్రమోహన్ ,డ్యాగల సురేష్ మాదాసి ప్రవీణ్, రమేష్,అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---

# జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



జెడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాలలో ప్రజాకవి కాలోజి నారాయణరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్ర రావు కాళోజీ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసిన తదనంతరం మాట్లాడుతూ. సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుగు నుడికారాలను సరళంగా తీర్చిదిద్ది సామాన్యు డి భాష వ్యాస లను తెలుగు భాషలో చేర్చి కాళోజి రాసిన నా గొడవ సమాజానికి ఉత్తేజాన్ని అందించింది అన్నారు. తెలంగాణ సమస్యలపై ముఖ్య సూటిగా స్పందిస్తూ ఆయన గలమెత్తిన తీరు సమాజానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని నినదించిన దేశాన్ని తెలంగాణ ప్రజల హృదయాన్ని గెలుచుకున్న ప్రజాకవి కాలోజిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ భాష యాసను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్ ఎంఏ సాధాత్ ఏ చంద్రకళ, ఎం.డి రాయబోస్, బి నాగరాణి, వి రవికుమార్,బి రవీందర్, పిటి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

---

# హైకోర్టు తీర్పుకు అనుగుణంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలి...

**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**హన్మకొండ, సెప్టెంబర్09(ప్రజా జ్యోతి):**



పార్టీ మారిన ఎమ్మెల్యేల పై హై కోర్టు తీర్పు అనుగుణంగా నాలుగు వారాలలో విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్ పై హైకోర్టులో విచారణ జరిగింది సుదీర్ఘ వాదనలు జరిగిన అనంతరం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లో విచారించి నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. ఒకవేళ స్పీకర్ నిర్లక్ష్యం చేస్తే తమే విచారణ చేస్తాం అని హైకోర్టు చెప్పింది స్పీకర్ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం అన్నారు. 1985లో రాజీవ్ గాంధీ 52వ షెడ్యూల్ సవరణ ద్వారా పార్టీ మారే, పార్టీ నిర్ణయాన్ని దిక్కరించే వారిపై అనర్హత వేటు వేయాలని చట్టం తెచ్చారు.ఒక సమయం దానిలో పెట్టకపోవడమే ఇన్ని అనర్థాలకు కారణం అన్నారు. 39 ఏళ్ల క్రితం చట్టం వచ్చినా అందులో లోసుగులు ఉండడం కొందరికి ఉపయోగంగా మారింది ప్రధాని మోదీ అన్నీ నీతిలే చెప్తారు. ఎన్నో చట్ట సవరణలు తెచ్చిన మోడీ ఈ చట్ట సవరణ చేయరు అన్నారు.తెలంగాణ స్పీకర్ రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ఖర్గే మాటలు వినకుండా విచారణ చేయాలి అన్నారు.స్పీకర్ కి 4, 6 వారాల్లో నిర్ణయం తీసుకునేలా చట్ట సవరణ చేయాలి మోడీ ప్రభుత్వం వెంటనే 10వ షెడ్యూల్ రద్దు చేయకుంటే ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు గౌరవం కోల్పోతారు అన్నారు.ఆనాడు చట్టం తెచ్చినప్పుడు రాజీవ్ గాంధీ ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, రాష్ట రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగర్ల వెంకన్న, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, మైనార్టీ నాయకుడు నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

---

## వాహనదారులకు జరిమానా విధించిన న్యాయమూర్తి గుర్రపు వీరస్వామి

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వాహనదారులకు సోమవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి విచారణ జరిపి జరిమానాలు విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 15 మంది వాహనదారులకు రూ. 17,500/- లు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ 30 మందికి విచారణ జరిపి రూ. 41,500/- లు న్యాయమూర్తి జరిమాన విధించారు.

## మహంకాళి యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మూడవరోజు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. కార్యక్రమంలో మహంకాళి యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ముష్కే రవీందర్



**టేకుమట్లసెప్టెంబర్ 9 ప్రజాజ్యోతిన్యూస్**

తెలంగాణకాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ను సోమవారం టేకుమట్ల మండలంలోని కుందనపెల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముష్కరవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగారవీందర్ మాట్లాడుతూప్రజా పాలనలోప్రభుత్వం నిరుపేదలసంక్షేమంతో పాటుఅలాగేకాంగ్రెస్ పార్టీబలోపేతానికి కష్టపడ్డప్రతి నాయకుడికి, కార్యకర్తకుగుర్తింపు ఇస్తుందిఅనడానికిబిసి గౌడసామాజికవర్గానికి చెందినమహేష్ గౌడ్ కి అధ్యక్షపదవి ఇవ్వడమేనిదర్శనం అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసంకష్టపడ్డ ప్రతిఒక్కకార్యకర్తకు కూడాస్థాయినిబట్టి పార్టీ అవకాశాన్ని ఇస్తుందనిఆయన ఆశాభావంవ్యక్తం చేశారు.ఆయనవెంట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారావు ఉన్నారు.

## బల్దియాలో గ్రీవెన్స్ కార్యక్రమం

– ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన అదనపు కమీషనర్, అధికారులు



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కమీషనర్ రాజేందర్ రెడ్డి తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా ఇంజనీరింగ్– 17, హెల్త్ సానిటేషన్– 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)– 03, టౌన్ ప్లానింగ్– 28 మొత్తం 54 ఫిర్యాదులు అందినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేకర్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, టిపిఆర్ఓ కోల రాజేష్ కుమార్ గౌడ్, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలు కుటుంబానికి చేయూతనందించిన మిత్రులు



కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :

మండల కేంద్రానికి చెందిన 1995 – 1996 బ్యాచుకు చెందిన జెడ్పిఎస్ఎస్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితురాలి కుటుంబానికి చేయూతను అందించారు. తమ స్నేహితురాలు తాటిపాముల ఉమకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు జగదీష్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ స్నేహితులు 1995 – 96 కు చెందిన వారందరూ కలిసి 30000 రూపాయలను సేకరించి వారి కుటుంబానికి ఆదివారం అందించి తమ వంతుగా చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో దామెర నవీన్, మద్దేబోయిన లింగయ్య, నర్మెట శ్రీనివాస్, ముత్యం వెంకట సోములు, నాగరబోయిన సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మొగులపల్లి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి: మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన బొచ్చు సునీల్ తల్లి బొచ్చు ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించగా బొచ్చు సునీల్ 2022 –03 బ్యాచ్ 10వ తరగతి మిత్రులు 20వేల రూపాయల సహాయం అందించి సునీల్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సునీల్ చిన్ననాటి మిత్రులు వీరస్వామి, యార మల్లారెడ్డి, నాగుల శ్రీనివాస్, కాశ బోయిన అశోక్, వైనాల స్వామి, పెంతల రాజు, నేర్పటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మతోన్మాద దోపిడి వ్యతిరేక ఉద్యమాలకు రైతాంగ సాయుధ పోరాటం దిక్సూచి

–ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

–ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట/ప్రజాజ్యోతి

మతోన్మాద అవినీతి అవకాశవాద దోపిడి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దిక్సూచి లాంటిదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని నింపేందుకు సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు గ్రామ గ్రామాన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని తమ కబంధహస్తాల్లో బంధించుకొని ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న నైజాం రజాకార్లకు పటేల్ పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కావాలని కుల మతాలకతీతంగా యావత్తు ప్రజానీకం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాడి నైజాంను తరిమికొట్టి భారత దేశంలో అంతర్భాగంగా కలిపి చరిత్రలో నిలిపితే ప్రస్తుత మతోన్మాద బిజెపి పాలకులు చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమానికి మతం రంగు పులుముతూ చరిత్రను వక్రీకరిస్తూ ప్రజల్లో విషం చిమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం పాలకుల ప్రజా వ్యతిరేక మతోన్మాద అవినీతి అవకాశవాద రాజకీయాల పట్ల ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను తెలియజేస్తూ భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తిని నింపుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రదర్శనలు కార్యక్రమాలు చేయాలని సెప్టెంబర్ 10న హైదరాబాద్ ఓంకార్ భవన్ హాల్ లో జరిగే ప్రారంభ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు కదిలి స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కాకపోతే ఆందోళనలు చేపట్టాలని కోరారు. పార్టీ నిర్మాణాన్ని చక్కబెట్టుకునేందుకు శాఖలను కమిటీలను రెగ్యులర్ గా జరపాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు వంగల రాగసుధ నాగెల్లి కొంరయ్య కన్నం వెంకన్న కనకం సంధ్య జిల్లా కమిటీ సభ్యులు సుంచు జగదీశ్వర్ మహమ్మద్ రాజా సాహెబ్ ఎండి ఇస్మాయిల్ సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం జన్ను రమేష్ ఐతమ్ నాగేష్ గాజుల వెంకటయ్య దామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి,పీఎంపీలపై దాడులు ఆపివేయాలి





–అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీగా శాంతియుత ర్యాలీ.

–ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేత.

నర్సంపేట/ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి,పీఎంపీలపై వైద్య ఆరోగ్య శాఖ,మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపివేయాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు,నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు స్వామినాథ్ కోరారు. ఇటీవల కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి,పీఎంపీలపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారు. అందుకు నిరసనగా నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి,పీఎంపీలు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రథమ చికిత్సా చేస్తూ ఆపదలో ఆదుకుంటున్న ఆర్ఎంపి,పీఎంపీలపై ప్రభుత్వ అధికారులు దాడులు చేయడం సమంజసం అని ప్రశ్నించారు. గత ఉమ్మడి రాష్ట్రంలో నర్సంపేట సివిల్ ఆసుపత్రిలో తెలంగాణ పరిధి జిల్లాల ఆర్ఎంపి,పీఎంపీలకు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. దాడులకు నిరసనగా ఈ నెల 9 నుండి 12 వరకు గ్రామీణ వైద్య సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు రమేష్,మండల అధ్యక్షుడు హనుమంత్,నల్లబెల్లి మండల అధ్యక్షుడు చక్రపాణి,చెన్నారావుపేట మండల అధ్యక్షులు నార్లపూరి ఐలయ్య,ఖానాపురం మండల అధ్యక్షులుశంకరయ్య,రమేష్,నెక్కొండ మండల అధ్యక్షులు కుమారస్వామి ,దుగ్గొండి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు పెండ్యాలమధు,సదానందం,నరేష్,జీవన్,సుధాకర్,దామోదర్,రఘుపతి, స్వామిగౌడ్,రహీమొద్దీన్,సాంబశివుడు,అనిల్,పాషా,సి,రారుద్దిన్,శ్రీను,కిరణ్,శ్రీదర్ పలువురు డివిజన్ పరిధి గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# బల్దియాలో కాళోజీ జయంతి వేడుకలు

**– పూలమాల వేసి నివాళులు అర్పించిన అదనపు కమీషనర్, అధికారులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**
ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు 110వ జయంతిని వరంగల్ బల్దియా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మరియు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి నేటి సమకాలీన సమాజానికి ఆయన 'నా గొడవ' ద్వారా అందించిన సాహిత్యం నిత్య చైతన్యం అని అన్నారు. గత పదేళ్లుగా కాళోజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో ఎస్ఈ లు ప్రవీణ్ చంద్ర,




రాజయ్య, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, సిఎంహెచ్ఓ డా.రాజేష్, పిఆర్ఓ ఆయూబ్ అలీ, ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేకర్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

---

# ఉపాధ్యాయులకు వెన్నుదన్నుగా పీఆర్టీయూటీఎస్

**తొర్రూరు, సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి )**
ప్రతి ఉపాధ్యాయునికి పీఆర్టీయూటీఎస్ వె న్నుదన్నుగా ఉంటుందని మహబూబాబాద్ జిల్లా పీ ఆర్ టీ యు ప్రధాన కార్యదర్శి శ్రీ మిరియాల సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం పీ ఆర్ టీ యు తొర్రూర్ మండల సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం లో మాట్లాడుతూ పీఆర్టీయూటీఎస్ సంఘం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అతి త్వరలోనే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ సాధించి ఎంఈవో, జేఎల్ తదితర పోస్టులలో ప్రమో షన్లు ఇస్తామన్నారు. దసరా కానుకగా రెండు డీఏలను విడుదల చేస్తూ మంచి ఫిట్మెంట్తో పీఆర్సీ సాధించడానికి ముందున్నామన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎ న్నికలలో పీఆర్టీయూకు సంబందించిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష , ప్రధాన



కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం, రాష్ట్ర బాధ్యులు లింగమూర్తి, జిల్లా బాధ్యులు శ్రీనివాస్ , మండల నాయకులు రాజేందర్, సునీల్ కుమార్, రవీందర్, రంజాన్, రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

---

# కుమారస్వామి గౌడ్ కు మోకుదెబ్బ నాయకుల నివాళులు

**నర్సంపేట/ప్రజాజ్యోతి**
నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో బోడిగే కుమారస్వామి గౌడ్ స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో కీశే. కుమారస్వామి గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమారస్వామి గౌడ్ కుమారులు కిరణ్ గౌడ్, అశోక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, ఇటుకాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ఆనందం గౌడ్, కక్కెర్ల కుమార్ గౌడ్, కట్ల సుధాకర్ గౌడ్, మేరుగు శ్రీనివాస్ గౌడ్, దుపటి మల్లయ్య గౌడ్, కట్ల కనుకయ్య గౌడ్, బూడిద రవీందర్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, తాళ్లపెల్లి



కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ బూర్గు రవీందర్ గౌడ్, నాలం విజయ్ కుమార్ గౌడ్, బోడిగే వినయ్ కుమార్ గౌడ్,వేముల రవి గౌడ్, మర్ద దేవేందర్ గౌడ్,దుపటి కుమార్ గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్, బోడిగే క్రాంతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస సంబరాలు

**కొడకండ్ల / జనగామ సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :**
మండలంలోని రామవరం గ్రామపంచాయతీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం సంబరాలలో భాగంగా ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేపించారు. శ్రీమంతాలు, నిర్వహించి పోషక విలువల గురించి గర్భిణీలకు, తల్లులకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ, గ్రామ కార్యదర్శి నాగమణి, సఖి ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు వి మంగ జి అమరావతి కే రజిత బి రేణుక ఆశాలు ఏఎన్ఎం తల్లులు పిల్లలు ఆయాలు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



---

## ఘనంగా వినాయక చవితి వేడుకలు..

**–కుంకుమ పూజా చేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్నా లోహిత మాజీ ఎంపిటిసి అడ్డగట్ల దుర్గారావు–సునిత దంపతులు**



**సంగెం,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):**
గణపతి నవరాత్రులను పురస్కరించుకుని సంగెం మండలంలోని లోహిత గ్రామంలో శివపంచాయతన రామలింగేశ్వర ఆలయంలో వినాయక స్వామికి రెండవ రోజు మాజీ ఎంపిటిసి అడ్డగట్ల దుర్గారావు–సునిత దంపతులు ఘనంగా కుంకుమ పూజా నిర్వహించారు.అనంతరం గణనాథుడికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగినెని రాజేశ్వర్ రావు సరోజన,బుద్దినేని శ్రీనివాసరావు–లక్ష్మి,బొప్పాని సరోజన,సుమతి,కొమురవెల్లి శారదా,తక్కలపల్లి పుష్పలత సుగుణమ్మ,గ్రామ యువత,తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల ఆశాజ్యోతి మావో




**తొర్రూరు, సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి )**
ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజలను సంఘటిత పరిచి విముక్తి వైపు నడిపించిన మహా నాయకుడు మావో అని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంద) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శికొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద మావో 48 వర్ధంతి సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ చైనా లో వలె భారతదేశంలో పీడిత వర్గాలపై సాగుతున్న దోపిడీ,వివక్షతలకు వ్యతిరేకంగా మావోస్ఫూర్తి తో వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు మరింత పేదలుగా ధనికులు శతకోటీశ్వరులుగా మారుతున్న విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీ లాభాలలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు.భారీ వర్షాలతో వరదలు పోటెత్తి చెరువులు కుంటలు తెగి రోడ్లు కట్టయి లక్షలాది ఎకరాల పంటలు దెబ్బతిని కోట్లాది రూపాయల పెట్టిన రైతాంగం నష్టపోయారని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన కూలీల ఇండ్లను తెగిన రోడ్లను మరమ్మత్తులు చేయాలని లేదంటే ఆందోళన తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంల్ )మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ ముంజంపల్లి వీరన్న మాట్లాడుతు విప్లవ ఆదర్శాలను నేటి యువత తెలుసుకొని ఆ మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, సంపత్, పుల్లయ్య, యాకయ్య , రాము, లక్ష్మి, వెంకటమ్మ, విజయ పాల్గొని ప్రసంగించారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



తొర్రూరు , సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి )

తొర్రూరు మండలం పోలేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం కాళోజి జయంతి , తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారునిగా, తెలంగాణ భాషా సాహితీరంగంలో విశేష కృషిచేసిన వ్యక్తిగా ,కాళోజీ నారాయణరావు గారు మరీ ముఖ్యంగా తెలంగాణను వారికి ప్రాతఃస్మరణీయుడని కొనియాడారు .వారి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయక మన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థులచే మధుర జ్ఞాపకంగా ఉండటానికి గాను ఒక ఆక్టివిటీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమా, సుమలత, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు దారి తప్పడంతో బంధువులకు అప్పగించిన ఎస్ఐ



వాజేడు, ప్రజాజ్యోతి:

దారితప్పి ఓ వృద్ధురాలు వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చేరుకోని వర్షానికి తడిచి ఓ పాకలో కూర్చొని వణుకుతూ ఉండంగా సోమవారం గ్రామస్తులు ఈ విషయాన్ని వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ కు తెలుపగా ఎస్ఐ వృద్ధురాలు దగ్గరికి వెళ్లి వివరాలు కనుక్కొనగా ఆమె అబ్బు మహాలక్ష్మి(70), ఆళ్ల పెళ్లి గ్రామం కొత్తగూడెం జిల్లా నుండి వచ్చానని తెలపడంతో ఆమెను వాళ్ల బంధువులను పిలిపించి వాళ్లకి అప్పచెప్పారు. వృత్తి దర్మం అంకిత భావంతో పనిచేయడమే కాకుండా మానవత్వం సామాజిక బాధ్యత కలిగిన అధికారిగా వాజేడు ఎస్ఐ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ప్రజా సమస్యలపై రాత్రి, పగలు తేడా లేకుండా మండలంలో శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తూ తనకు మంచి మనసు, మానవత్వం వుందని చాటుతూ, అధికారి అంటే కేవలం వృత్తికి మాత్రమే పరిమితమయ్యే నేటి కాలంలో పోలీస్ అంటేనే కఠినం గుర్తుకు వస్తుంది. కానీ ఇతర అధికారులు కూడ సమాజంపట్ల తమ బాధ్యత నిర్వర్తించవచ్చు అని అందరి మదిలో సామాజిక బాధ్యత గుర్తు చేస్తున్న పోలీస్ అధికారికి సలాం... అంటున్న మండల ప్రజలు.

# జర్నలిస్ట్ అశోక్ మృతి చాలా బాధాకరం..

- దిగ్భంతిలో ఎల్కతుర్తి మండల జర్నలిస్టులు
- చింతలపల్లిలో నేడు అశోక్ అంత్యక్రియలు

హన్మకొండ, సెప్టెంబర్09(ప్రజా జ్యోతి):

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో సీనియర్ జర్నలిస్ట్ హింగె అశోక్ మృతి పట్ల మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ అశోక్ కు ఘనంగా నివాళి అర్పించారు. అశోక మృతి వార్త తెలియగానే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి,సీనియర్ నాయకులు గోలి రాజేశ్వరరావు, ముప్పు మహేందర్, గొర్రె మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు హింగె శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్, తంగళ్ళపల్లి రమేష్, డాక్టర్ రమేష్, శనిగరపు వెంకటేష్ లు తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ అశోక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్,సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు కడారి రాజు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని సంతాపాన్ని వ్యక్తం చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బూర్గుల రామారావు, వివిధ గ్రామాల అధ్యక్షులు అశోక్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. వీరితోపాటు మండలంలోని వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మండలంలోని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. మృతి చెందిన జర్నలిస్ట్ అశోక్ స్వగ్రామం ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# ఎడతెరిపిలేని వర్షాలకు ప్రబలుతున్న విష జ్వరాలు






-ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహణ

నరసింహులపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకి విష జ్వరాలు ప్రబలడంతో నరసింహుల పేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించిన స్థానిక పల్లె దావకాన సిబ్బంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురవడంతో నరసింహుల పేట ఎస్సీ కాలనీలో దోమల బెడద ఎక్కువ ఉండటం వల్ల విష జ్వరాలు ప్రబలి పలువురు అనారోగ్యం పాలయ్యారు ఈ మేరకు సమాచారం అందుకున్న స్థానిక పల్లె దావకాన సిబ్బంది ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని దంతాలపల్లి మెడికల్ అధికారి సూచనల మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో భాగంగా సుమారు 76 మందికి బిపి, షుగర్, డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ టెస్ట్ చేయగా అందరికీ నెగిటివ్ రాగా నలుగురికి వైరల్ ఫీవర్, ముగ్గురికి బిపి, కీళ్ల నొప్పులు గా తేలింది ఆ యొక్క జ్వరాలకు సంబంధించిన మెడిసిన్ మెడికల్ అధికారులు రోగులకు అందించడం జరిగింది. ఈ యొక్క మెడికల్ క్యాంపు ని స్థానిక ఎమ్మార్వో స్వయంగా వచ్చి పరిశీలించి ఏమేమి టెస్టు చేశారు ఎవరికి ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులు ఉన్నాయని తెలుసుకోవడం జరిగింది అలాగే ఎమ్మార్వో నాగరాజు తన ఆరోగ్య పరిస్థితిని కూడా ఈ యొక్క మెడికల్ క్యాంపులో చెక్ చేసుకోవడం జరిగింది. దంతాలపల్లి మెడికల్ అధికారి డాక్టర్ చైతన్య పరిశీలించడం జరిగింది . అనంతరం ఎమ్మార్వో నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వానలకు మన మహబూబాబాద్ జిల్లా లో వర్షపాతం అధికంగా నమోదు అవ్వడంతో చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే ప్రజలందరూ కూడా వారి యొక్క పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అందువల్ల విష జ్వరాలను అలాగే డెంగ్యూ, మలేరియాలను కూడా అరికట్టవచ్చని అన్నారు.ఈ యొక్క క్యాంపులో స్థానిక పల్లె దావకాన సిబ్బంది సూపర్వైజర్ సుజాత, ఎమ్మెల్ హెచ్ పి అన్వేష్ , ఏఎన్ఎం ప్రసన్న కుమారి, ఆశా వర్కర్ వెంకటలక్ష్మి, మరియు కృష్ణవేణిలు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి




కొత్తగూడ సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి )

కొత్తగూడ మండలం పోగుల్లపల్లి జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్ నందు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమించిన కవిగా, తెలంగాణ భాష ,యాసను కాపాడిన వ్యక్తిగా కాళోజి నారాయణరావు గారిని మనమందరం గుర్తు పెట్టుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లి తెలంగాణ భాష, యాసలను సంస్కృతిని ,కళలను కాపాడుకోవాలని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు కాళోజి నారాయణరావు గారు జైలు జీవితాన్ని కూడా అనుభవించినారని తెలిపారు. ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వారి భవిష్యత్తును సుందరంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి సుధాకర్ ,ఎండి పాషామియా, వి నరసయ్య,ఓ సాంబయ్య ,ఎం రాంబాబు,ఏ.వసంత జె.జమ్మేలాల్,ఎం.సూరయ్య బి.శ్రీలత,బి.మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మావో ఆలోచన విధానం ప్రపంచ దేశాలకు దిక్సూచి

కొత్తగూడ సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి)

మార్క్సిజం, మావో ఆలోచన విధానం ప్రపంచ దేశాలకు మార్గదర్శకం ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మావో 48వ వర్ధంతి సందర్భంగా స్థానిక న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పొలదుగు కృష్ణ స్మారక భవనంలో మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ దోపిడీ అనిచివేతలకు గురవుతున్న పేద ప్రజలకు అండగా ఉంటూ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా కామ్రేడ్ మావో నిర్మించిన పోరాటం అజరామమని అన్నారు. వ్యవసాయక విప్లవానికి చైనాలో గెరిల్లా సైన్యాన్ని నిర్మించి ప్రజలకు దున్నేవానికి భూమి దక్కాలని ఉద్యమించి కమ్యూనిస్టు రాజ్యాన్ని తీసుకురావడంలో సఫలీకృతుడయ్యాడని కొనియాడారు. భూస్వామ్య పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా విప్లవాన్ని నిర్మించి ప్రపంచ దేశాలకు మావో అందించిన ఆలోచన స్ఫూర్తి దాయకమని కొనియాడారు.శ్రమ విలువ శ్రమకు తగ్గ వేతనం దక్కలని మావో ఆలోచన వెలుగులో నేడు దేశంలో వ్యవసాయ విప్లవం వెలుగులో ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో నూతన ప్రజాసామిక విప్లవ సాధన కోసం ఉద్యమించాలనివారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, పిన్నింటి నారాయణరెడ్డి,వెంకన్న, దేవులపల్లి మంగన్న, రామ అక్క, సౌందర్య, రమ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్య మహాసభ జనగామ జిల్లా 2024-26 ఎన్నికల నోటిఫికేషన్

జనగామ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి )

జనగామ జిల్లా 2024-26 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకు జిల్లా అధ్యక్షులు శ్రీ పార్ని కమల్ ఎన్నికల నోటిఫికేషన్ ను రాష్ట్ర అధ్యక్షులు సూచన మేరకు విడుదల చేయడం జరిగింది.ఆ యొక్క షెడ్యూల్ ప్రకారం ఈ నెల అనగా సెప్టెంబర్ 24 వ తేదీ మంగళ వారం నాడు నామినేషన్ సమర్పణ మరియు పరిశీలన 25 వ తేదీ నాడు ఉపసంహరణ తుది జాబితా ప్రకటన దివి సెప్టెంబర్ 28 వ తేదీ శని వారం నాడు ఎన్నికలు నిర్వహించబడును.ఎన్నికలలో పాల్గొనేవారు ఈ షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర నియమావళి సూచనల ప్రకారం ఎన్నికలలో పాల్గొనవచ్చు అని తెలిపారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు అందరూ ఎన్నికల షెడ్యూల్ ని పరిశీలించి తదనగుణంగా ఎన్నికలు విజయవంతంగా నిర్వహించుటకు మీ వంతు సహాయ సహకారాలు బాధ్యతను అందించాలని కోరుచున్నాము. జైన రమేష్ ప్రధాన కార్యదర్శి ఆర్య వైశ్య మహాసభ జనగామ జిల్లా అయిత బుచ్చి బాబు కోశాధికారి ఆర్య వైశ్య మహాసభ జనగామ జిల్లా




# గ్రామీణ వైద్యులపై దాడులను ఆపాలి



- ములుగు జిల్లా కేంద్రంలో ఆర్ఎంపీల నిరసన కార్యక్రమం
- మూడు రోజుల పాటు ఆర్ఎంపీల వైద్య సేవలు నిలిపివేత

ములుగు జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి:

ములుగు జిల్లాలోని అన్ని మండలాల గ్రామీణ వైద్యులు టిఎస్ఎంసి, ఐఎంఎ అధికారులు జరుపుతున్న దాడులను ఖండిస్తూ నిరసనగా సోమవారం ఆర్ఎంపి, పిఎంపిలందరూ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్దనుండి ర్యాలీగా టీఎస్ఎంసి, ఐఎంఎ అధికారులు జరుపుతున్న దాడులను నిలిపివేయాలని, గ్రామీణ వైద్యుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తూ కలెక్టరేట్ కు చేరుకొని కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి కలెక్టర్ టీఎస్ దివాకర అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్ మహేందర్ కు వినతిపత్రం అందజేసి ఆర్ఎంపి, పిఎంపీల వైద్య సేవలను, సమస్యలను గుర్తించాలని, తాత, ముత్తాతల కాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు వైద్య సేవలను కొనసాగిస్తున్నారని, గ్రామీణ వైద్యుడు లేని గ్రామం లేదని, ఆర్ఎంపీ వైద్యుడితో వైద్యం చేయించుకోని వ్యక్తి లేడని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామీణ వైద్యులందర్నీ తప్పు పట్టడం సమంజసం కాదని, గ్రామీణ వైద్యులు రాత్రి, పగలు తేడా లేకుండా వైద్య సేవలు చేస్తున్నారని, ఆర్ఎంపి, పిఎంపీలకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చే విధంగా సిఫారసు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చారని, రాజశేఖర్ రెడ్డి మరణంతో మధ్యలోనే శిక్షణ కార్యక్రమం నిలిచిపోయిందని, ఆర్ఎంపీ, పిఎంపీలకు శిక్షణ ఇచ్చి గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్ఎంపి, పిఎంపీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు జిల్లాలోని అన్ని మండలాలలోగల గ్రామాల్లోని ఆర్.ఎం.పి, పి.ఎం.పిలు తమ వైద్య సేవలను మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులపాటు నిలిపివేయనున్నట్లు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, ఆర్ఎంపి, పిఎంపీలు పాల్గొన్నారు.



# నూతన టిపిసిసి ప్రెసిడెంట్ ను కలిసిన రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గ్రేటర్ వరంగల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి సోమవారం హైదరాబాదులోని మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చెంది రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలని రాజనాల శ్రీహరి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర రమేష్ కు ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి)

మహబూబాబాద్ జిల్లా ఈదుల పూసపల్లి, సీతల తండ నివాసి అజ్మీర రమేష్ జీవనోపాధి నిమిత్తం ప్రైవేట్ కంపెనీలలో పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునే వాడు, అజ్మీర రమేష్ గత కొంత కాలం నుండి షుగర్ సమస్యతో వైద్యం తీసుకుంటూ కాలం నెట్టుకోస్తూ, ఇటీవల కాలుకు గాయం కావడంతో కుడి కాలును కోల్పోవడం తో , మహబూబాబాద్ పెస్టిసైడ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మిత్ర బృందం హరికృష్ణ, అశోక్, సరేష్, హేమ, రాజకుమార్, నవీన్ సీతల తండా లోని తమ మిత్రుడైన అజ్మీర రమేష్ గృహానికి వెళ్లి మనో ధైర్యాన్ని ఇస్తు, మిత్రుడికి ఆర్థికంగా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు స్నేహితులందరూ కలిసి 30000 రూపాయలు , రమేష్ అసోసియేషన్ వద్ద 4000 చిట్టి కట్టగా వచ్చిన 5000 రూపాయలు, మొత్తంగా 35000 రూపాయలు అజ్మీర రమేష్ కు తన నివాసంలో అందించడం తో, అజ్మీర రమేష్ మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియ పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఎం జిల్లా నాయకత్వం పర్యటన



**హన్మకొండ, సెప్టెంబర్09(ప్రజా జ్యోతి):**

గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్లోని భగత్ సింగ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో సిపిఎం జిల్లా నాయకత్వ బృందం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు బొట్ల చక్రపాణి గుడిసెవాసుల అందర్నీ కలిసి కాలని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సైడ్ కాలువలు లేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని కాలనీ ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసె వాసులను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వ వచ్చి సంవత్సరం అవుతున్న వరంగల్ నగరంలో ఉన్నటువంటి స్లమ్ ఏరియాలో ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి వారికీ మౌలిక సదుపాయాలైనటువంటి రోడ్డు, డ్రైనేజీ మురికి కాలువలను నిర్మించాలని స్లం ఏరియాలను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మంద మల్లేశం, సిపిఎం నార్త్ ఏరియా కమిటీ కన్వీనర్ గాద రమేష్, దాసరి నరేష్, కనకం సదానందం, జనగాం చెట్టుపిల్ల అమృత, మండల అనిత, అరిగేల రాజరాజేశ్వరి, దేవి, భోగి సప్న, అల్లికల నమోదు లక్ష్మి,, కడివెండి లలిత, భుజగుల సుశీల, చెంగిలి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల మండల స్థాయి కమిటీ నియామకం



**వర్ధన్నపేట సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం, టీఎన్జీవో సంఘానికి అనుబంధంగా వర్ధన్నపేట మండల స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షునిగా పంతాటి మురళీకృష్ణ పంచాయతీ కార్యదర్శి చెన్నారం . ప్రధాన కార్యదర్శిగా జంగపల్లి సురేష్ పంచాయతీ కార్యదర్శి రామవరం, ట్రెజరర్ గా నాగపురి అన్వేష్ పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి. ఉపాధ్యక్షురాలుగా జ్యోతి లత పంచాయతీ కార్యదర్శి దమ్మన్నపేట, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఆకుల పృథ్వీరాజ్ బొక్కల గూడెం , గౌరవాధ్యక్షుని గా ఏ రామారావు పంచాయతీ కార్యదర్శి ఇల్లంద, ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీ మూడు సంవత్సరాల కాలపరిమితికి ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు..

# కాంగ్రెస్ ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేసి చాపర్తి కుమార్ 16 వ రోజు ఆమరణ దీక్షను విరమింప చేయండి

**-రజకకుల సంఘం నాయకులు డిమాండ్**

**వర్ధన్నపేట సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

చాపర్థిని కుమార్ గాడ్గే ను పరామర్శించిన కుల సంఘం పెద్దలు మాట్లాడుతూ... రాహుల్ గాంధీ కామారెడ్డి బహిరంగ సభలో ఇచ్చిన హామీ బీసీ డిక్లరేషన్ స్థానిక ఎన్నికల్లో చట్ట సభల్లో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు గెలిచిన తర్వాత వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని. ఇప్పటికైనా కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాన్ని నెరవేర్చి బీ సీ ల ఆత్మ గౌరవం కాపాడాలని అన్నారు. రజక సంఘం నాయకులు కత్తెర పెల్లి వేణు మాట్లాడుతూ... రజక ఫెడరేషన్ కు చైర్మన్ ను వెంటనే నియమించి నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ , రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నల్లతీగల రాజయ్య , రజక కుల సంఘం నాయకులు మునుకుంట్ల ఆగయ్య , కత్తెర పెల్లి వేణు, పున్నం వెంకటేష్, కందుల రవి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీయుత గౌరవనీయులైన జనగామ జిల్లా కలెక్టర్ కి నమస్కరించి వ్రాయునది ఏమనగా....

**జనగామ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ):-**

సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాల గురుకులం చేర్యాల నుండి జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలోని ప్రగతి ఫార్మసీలోకి మార్చుట కొరకు తెలంగాణ సాంఘీక సంక్షేమ నర్మేట పాఠశాలను తన యొక్క అధికార దుర్వినియోగం గత ప్రిన్సిపాల్ మరియు ఆర్ సి ఓ పిల్లల తల్లితండ్రులకు ఎలాంటి సమాచారం అదించకుండ చేర్యాలకు తరలించారు..గతంలోని పెంబర్తిలో ప్రగతి ఫార్మసీ కళాశాలలో మంచి సౌకర్యాలు ఉన్నటువంటి హాస్టల్ ను చేర్యాలకు తరలించారు.గతంలో చేర్యాలలోని హాస్టల్లో సిద్దిపేటకు సంబంధించిన డిగ్రీ కళాశాల ఉండేది.అందులో 250 మంది విద్యార్థులకు సర్దుబాటు కాకనే దానిని సిద్దిపేటకు తరలించారు.. అలాంటి భవనంలో 640 మంది పిల్లలను గత ప్రిన్సిపాల్ తరలించి వారిని ఇబ్బందులకు గురిచేసారు.. అప్పటి ప్రిన్సిపాల్ యొక్క తప్పుడు నిర్ణయం వలన ఇప్పుడు పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు..దయతలచి అట్టి నర్మేట హాస్టల్ ను తిరిగి జనగామకు అన్ని వసతులు గల భవనంకు తరలించగలరని మనవి.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ మార్కస్ హెూప్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ డైరెక్టర్ దీప్తి రమేష్,మద్దెల కార్తిక్,యాకూబ్,మరియు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తల్లితండ్రులు మద్దెల యాదగిరి, రామ్ మల్లయ్య,పాల్గొనడం జరిగింది.



# గీసుకొండలో కాళోజీ జయంతి వేడుకలు...

**-కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఇన్చార్జి ఎంపిడిఓ కమలాకర్ ఎంపీవో అదేపు ప్రభాకర్**

**గీసుకొండ,సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):**

కాళోజీ నారాయణరావు 110 జయంతి సందర్భంగా సోమవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపిడిఓ కమలాకర్,ఎంపీవో అదేపు ప్రభాకర్,కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ..ఒక్క వ్యక్తి మంచి చెడులను గుర్తించేది వారి వారి పనులే అని వారు చెప్పిన మాటలు మన విధి నిర్వహణకు చాలా దగ్గరగా ఉంటాయని,కాళోజీ నారాయణరావు అంతటి గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందుటకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు.తెలుగు భాషకు చేసిన సేవలు మరువలేనివని,తెలుగు భాష సంస్కృతిని పెంపొందించుటకు చేసిన కృషి ఫలితంగా వారి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ షాజహాన్,జూనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి,ఈసి శ్రీలత,టిఎలు సుష్మా,ఓంకార్,ఆపరేటర్లు సురేష్,రాకేష్,రాజేష్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## బస్సు ప్రమాదంలో చనిపోయిన బాధితులకు న్యాయం చేయాలి

**-కలెక్టర్ ను కలిసిన బాధిత కుటుంబ సభ్యులు**

**జనగామ జిల్లా సెప్టెంబర్ 09( ప్రజా జ్యోతి):-**

గత వారం రోజుల క్రితం పాలకుర్తి సమీపంలో వావిలాల క్రాసింగ్ వద్ద బస్సు లారీ ఢీకొన్న సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న పాలకుర్తి చెందిన మహమ్మద్ నసీమా తో పాటు మరో ముగ్గురు మహబూబాబాద్ చెందినవారు చనిపోగా వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడి వారిని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఇదే విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రమాదంలో చనిపోయిన పాలకుర్తి నివాసి మహమ్మద్ నసీమా కుటుంబ సభ్యులు తో కలిసి జనగామ సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా జనగామ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా ని కలిసి బస్సులో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని వినతి పత్రం అందించారు.దానికి కలెక్టర్ రిజ్వాన్ భాషా సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబానికి ఆదుకుంటామని వారు తెలిపారు.అనంతరం సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఇట్టి బస్సు సంఘటన జరిగి వారం రోజులైనా ఇప్పటివరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించకపోవడం,కనీసం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి కూడా తెలపకపోవడం చాలా బాధాకరమని అలాగే పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు యశస్విని రెడ్డి బస్సు సంఘటనలో చనిపోయిన పాలకుర్తి వాసి మహమ్మద్ నసీమా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.సిఎం రేవంత్ రెడ్డి ఇట్టి సంఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని,వారికి ప్రభుత్వం నుండి 25 లక్షల ఎక్స్గ్రేషియా,ఇందిరమ్మ ఇల్లు,చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి వారిని ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కరీం,బషీర్,అబ్దుల్లా,అన్వర్,అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ పోతే చేతికి అందించిన సిఐ దామోదర్ రెడ్డి

**జనగామ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ):-**

జనగామ లో సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సిఐ పి .దామోదర్ రెడ్డి ప్రజలకు సూచించారు.దజనగామ జిల్లా పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను సిఐ చేతుల మీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఫోన్లను గుర్తించి సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని.సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.




ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సిఐ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జి. జె. సి లో ఘనంగా తెలంగాణా భాష దినోత్సవం




**-కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**


**జనగామ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ):-**

సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ, జనగామ నందు తెలంగాణా వైతలీకుడు, ప్రజల పక్షం వహించిన ప్రజాకవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ జయంతి మరియు తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి కళాశాల అధ్యాపకులు కాళోజి స్ఫూర్తి ని కొనసాగించేందుకు కృషి చేయాలన్నారు. నేటి విద్యార్థులు చైతన్య శీలూరుగా, జీవిత గమనం పొందాలని సుంచిశారు.




తెలంగాణా ఆవిర్భావం తరువాత అతని పేరు మీద కాళోజి హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అన్నారు. ప్రాంతేతరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు వెంకటేష్ ని సన్మానం చేశారు. వ్యాస రచన మరియు వ్యక్తిత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఐనవోలు మండల కేంద్రంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

అయినవోలు మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శక్తి కేంద్రం ఇంచార్జ్ పొన్నాల రాజు ఆధ్వర్యంలో అయినవోలు మండల అధ్యక్షుడు అడ్డగట్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. మండలంలో ప్రతి బూతు నుండి 200 మందికి తగ్గకుండా సభ్యత్వం చేయవలసింది గా బూత్ అధ్యక్షులను కోరడం జరిగింది. ప్రపంచంలోని అతిపెద్ద పార్టీగా బిజెపిని నిలపవలసిందిగా ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండ్లి తిరుపతి బూత్ అధ్యక్షుడు గోనె రఘు, కొట్టం రాజు, సీతా రాజారావు, అనుముల ఆగారెడ్డి, ప్రవీణ్ ,ప్రశాంత్ ,పొన్నాల శంకర్ ,పాక కుమారస్వామి, పెండ్లి నాగరాజు, పెండ్లి రాజకుమార్, రాంగోపాల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదుకు తరలించిన పద్మశాలి నవ సమాజ నిర్మాణం

**-పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత.**




**రఘునాథపల్లి,సెప్టెంబర్ 9( ప్రజాజ్యోతి)**

పద్మశాలి నవ సమాజ నిర్మాణానికి నేడు సభ సక్సెస్ అయిందని జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత అన్నారు.సోమవారం రఘునాథపల్లి నుండి ఆర్టీసీ బస్సులో హైదరాబాదులో జరిగే సభకు పద్మశాలి చేనేత కార్మికులు పద్మశాలి కులస్తులు తరలి వెళ్లారు.. సభకు పద్మశాలి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. సభలో పద్మశాలీలను మరింత చైతన్యపరిచారు త్వరలో వ్యవసాయ రైతులకు రుణమాఫీ లాగా పద్మశాలిలకు 290..కోట్లు..కూడా రుణమాఫీ జరిగే విధంగా పాటుపడతానని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రణాళిక అమలు చేయడం జరిగిందని అన్నారు.చేనేత కార్మికులకు 30 కోట్లతో రుణమాఫీ సీఎం ప్రకటించారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు నాయకులు రాపోలు రామ్మూర్తి . మండల అధ్యక్షులు కరిమికొండ వెంకటేశ్వర్లు.గుండ మధు.చింతకింది లక్ష్మీనారాయణ. వాల్లల అశోక్ .మండలం లోనివివిధ గ్రామాల కులస్తులు పాల్గొన్నారు.

## పిన్నవారి వీధిలో 'అయోధ్య బాల రాముని' అవతారంలో దర్శనమిస్తున్న గణపతి



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పిన్నవారి వీధిలో శ్రీ గణేశ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అయోధ్య బాల రాముని అవతారంలో ప్రతిష్టించిన మట్టి వినాయకుడు చూపరులను ఆకట్టుకుంటుంది. మూడవ రోజు సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కమల్ అయ్యగారి ఆధ్వర్యంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా గణేశ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కొరకై మట్టి గణపతిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు 50 కేజీల ప్రసాదాన్ని తయారుచేసి భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నారు. కార్యక్రమంలో అర్చకులు కమల్ అయ్యగారు, గణేశ ఉత్సవ మండలి సభ్యులు వల్లాల రాజ్ కుమార్, పోలా నటరాజ్, నాగేశ్వరరావు, సుధాకర్, శ్రవణ్ కుమార్, వంశీ, అరవింద్, దయానంద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసి అధ్యక్షుడిగా మహేష్ గౌడుకు శుభాకాంక్షలు తెలిపిన విసం సురేందర్ రెడ్డీ



హన్మకొండ, సెప్టెంబర్09(ప్రజా జ్యోతి):

టీపీసీసి అధ్యక్షుడిగా మహేష్ గౌడు ను డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలం అనీల్ రెడి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డీ, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

## నారాయణపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

కేసముద్రం ,సెప్టెంబర్ 09 ( ప్రజాజ్యోతి):



మండలంలోనినారాయణపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా యంఎల్ హెచ్ పి ఆర్.సుహాసిని ఆధ్వర్యంలో 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి, ఆశా వర్కర్లు తాడూరి కనక లక్ష్మి, మల్లం నాగలక్ష్మి, శాల్వ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

–జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి ):-



ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. సోమవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (49) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అర్జీల గురించి ఆరా తీశారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి సోమవారం అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణిని తప్పనిసరిగా నిర్వహించాలని, రెవెన్యూ కు చెందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత దరఖాస్తుల రికార్డులను సరిచూసుకోవాలని, అర్జీదారులకు సరిగ్గా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. బచ్చన్నపేట మండలం, బచ్చన్నపేట గ్రామానికి చెందిన చెరుకూరి శ్రీనివాస్ రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి పట్టా మార్పిడి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. నర్మేట మండలం, బొమ్మకూర్ గ్రామానికి చెందిన మాలోత్ మచ్చేందర్ రెవెన్యూ శాఖకు సంబంధించి తన సర్వే నంబర్ 106 వారాసత్వ భూమికై జరిగే అక్రమాలను అరికట్టి నిజమైన హక్కుదారులకు భూమిని కేటాయించి, తగు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మేడ రామచంద్రయ్య పంట రుణం రెన్యువల్ కొరకు ఎల్డీఎంకు ఆర్జీ ద్వారా కోరారు. జనగామ మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన రాధిక రెవెన్యూ శాఖకు సంబంధించి జాతీయ రహదారి భూ సేకరణ పరిహారం గురించి విన్నవిస్తూ అర్జీ చేశారు. జనగామ మండలం, యశ్వంతపూర్ గ్రామానికి చెందిన మేక సరోజన ఎల్ ఆర్ ఎస్ - 2020 ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లో యశ్వంత పూర్ గ్రామ పంచాయతీలో నమోదు కాకుండా జనగామ మున్సిపాలిటీ పరిధిలో తప్పుగా నమోదు జరగడంతో దానిని సవరించుట కోసం వినతిపత్రం సమర్పించనైనది. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్డీఓ వసంత, సీపీఓ ఎల్. శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ జయంతి, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి జనగామ కార్యాలయంచే జారీ చేయనైనది.

# 'వికసిత్ భారత్' బిజెపి తోనే సాధ్యం





- జిల్లా భాజపా అధ్యక్షుడు గంటా రవికుమార్
- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమం సోమవారం వరంగల్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. భాజపా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ శామ ప్రసాద్ ముఖర్జీ, దీన్దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల సాధనే మన ధ్యేయం అని అన్నారు. సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ మాట్లాడుతూ 2047 లోపు భారతదేశన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం శక్తివంతమైన బీజేపీ తోనే సాధ్యమని, ఆ సంకల్పాన్ని సాధించే దిశగా విశ్వగురువు భారత ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మార్గదర్శనంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు. జాతీయ స్థాయి నుంచి ప్రతి రాష్టం, నగరం, గ్రామం, బూత్ స్థాయి వరకు పార్టీని మరింత విస్తరించేలా, వరంగల్ జిల్లాలో ప్రతిష్టత్మకంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. 18కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజల సంక్షేమంలో వికసింప చేస్తున్న నరేంద్ర మోడి నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీలో సభ్యులమవుదాం. వికసిత భారతాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయించాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖ్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, సభ్యత్వ జిల్లా ఇన్చార్జి పాపారావు, సభ్యత్వ సహ ఇన్చార్జి పాపన్న, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ మరియు జిల్లా పదాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చ నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో ప్రమాదాన్ని పసిగట్టిన రైల్వే ఉద్యోగులకు సన్మానం





**-విధినిర్వహణలో అంకితభావం... భారీ ప్రమాదాన్ని నిలువరించింది**

**-భారీ వర్షాల సమయంలో సకాలంలో దెబ్బ తిన్న ట్రాక్‌లను గుర్తించిన**

**-ఆరుగురు దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు సత్కారం**

**-గడచిన 2 సంవత్సరాల పనితీరు విజయాలపై బుక్‌లెట్‌ను విడుదల**

**కేసముద్రం, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు అనగా సెప్టెంబర్ 9 , 2024 న సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో, ఇటీవలి భారీ వర్షాల సమయంలో దెబ్బ తిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించినందుకు తద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించినందుకుగాను ఆరుగురు ఉద్యోగులకు "సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్" అవార్డులను అందజేసారు మరియు "పర్ఫార్మన్స్ అచీవేమెంట్స్-(2022-23, 2023-24) - టూ గ్లోరియస్ ఇయర్స్ ఆఫ్ ఎక్సలెన్స్" పై బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్, నీరజ్ అగర్వాల్‌తోపాటు అన్ని శాఖల ప్రిన్సిపల్ హెడ్స్‌తో పాల్గొన్నారు. సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్ , గుంటూరు మరియు నాందేడ్ మొత్తం ఆరు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇటీవలి భారీ వర్షాల సమయంలో దెబ్బ తిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించడం ద్వారా రైలు కార్యకలాపాలలో భద్రతకు అనుగుణంగా తమ విధులను నిర్వర్తిస్తూ సంపూర్ణ అంకితభావం మరియు అప్రమత్తతో విధులను నిర్వర్తించిన ట్రాక్‌మ్యాన్/ నెక్కొండ జి . మోహన్‌బీ ట్రాక్‌మ్యాన్/ మహబూబాబాద్ బి. జగదీష్ బీ ట్రాక్‌మ్యాన్/ మహబూబాబాద్ కె. కృష్ణ బీ బ్రిడ్జ్ మ్యాన్/ మహబూబాబాద్ బి. జైల్‌సింగ్ బీ జె. ఈ /పి. వే / మహబూబాబాద్ శ్రీ వి. సైదా నాయక్ మరియు ఎస్.ఎస్. ఈ/పి డబ్లు / మహబూబాబాద్ పి . రాజ మౌళి కు " సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్" ప్రదానం చేశారు . బుక్‌లెట్ విడుదల సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అత్యధిక స్థూల మూలాధార ఆదాయాన్ని రూ. 2022-23లో 18, 976.51 కోట్లు మరియు తదుపరి ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ. రూ. 20, 339.36 కోట్లు. ఈ కాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 1465 రూట్ కి.మీల దూరం వరకు "కవాచ్" అనే ప్రతిష్టాత్మక అత్యాధునిక స్వదేశీ అభివృద్ధి చెందిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను మోహరించినట్లు ఆయన పేర్కొన్నారు.జనరల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే అనేక అవార్డులు మరియు ధృవపత్రాలను గ్రహీతగా ఉందని పేర్కొన్నారు. ఇది క్షణాలను ఆనందం మరియు గర్వంతో నింపడమే కాకుండా శ్రామికశక్తిలో నైతిక ప్రోత్సాహాన్ని కూడా సృష్టిస్తుంది. జోన్ గొప్ప దార్శనికతతో ముందుకు సాగుతున్న తీరు మరియు ప్రతి ఉద్యోగి సంస్థకు తమ శక్తియుక్తులను అందించడం ఖచ్చితంగా అభివృద్ధి పథంలో స్థిరమైన పురోగతిలో గొప్ప ప్రభావాన్ని సృష్టించగలదని ఆయన అన్నారు. దక్షిణ మధ్య రైల్వే సాధించిన విజయాలను సమగ్రంగా ప్రదర్శించేందుకు బహుముఖ బుక్‌లెట్‌ను తీసుకురావడానికి చేస్తున్న కృషిని జనరల్ మేనేజర్ అభినందించారు.జోన్ వ్యాప్తంగా రైళ్ల రాకపోకల భద్రతపై జనరల్ మేనేజర్ సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భద్రతకు సంబంధించిన వస్తువులు మరియు స్టేషన్ ఆస్తుల లభ్యత మరియు పనితీరుపై దృష్టి సారించి క్షేత్రస్థాయి తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని భద్రతా సంబంధిత రిజిస్టర్లు మరియు రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని మరియు రైళ్లను సురక్షితంగా నడిపేందుకు సురక్షితమైన పని పద్ధతులను అనుసరించాలని ఆయన క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. అగ్నిమాపక నిరోధక యంత్రాలు మరియు పొగను గుర్తించే పరికరాలు తదితర భద్రతా వస్తువుల లభ్యతపై ఆయన చర్చించారు.అరుణ్ కుమార్ జైన్ రైల్వే బోర్డు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి, సరుకు రవాణా రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపర్చడంపై దృష్టి సారించాలని డివిజనల్ రైల్వే మేనేజర్‌లందరిని ఆదేశించారు. యార్డుల్లో నిలచి ఉన్న రైళ్లలో ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలు జరగకుండా యార్డుల్లో ఖాళీ రేక్‌లను బిగించే భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. పర్యవేక్షకులందరూ క్షేత్రస్థాయి కార్యాచరణను నిరంతరం పర్యవేక్షించాలని, ఏదైనా సమస్య ఉంటే తక్షణమే హాజరుకావా లని మరియు వీలైనంత త్వరగా సరిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. భద్రతా విషయానికి సంబంధించిన ఫిర్యాదును తక్షణమే హాజరు కావాలని మరియు ఫిర్యాదు పూర్తిగా పరిష్కరించబడిందో సంబంధిత అధికారి తనిఖీ చేయాలని కూడా ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయక వంటల ప్రదర్శన

**కేసముద్రం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో తెలంగాణలో వివిధ సందర్భాలలో ఉపయోగించే సాంప్రదాయక వంటకాలను, పిండి వంటలను ప్రదర్శన చేయడం జరిగింది. ఇందులో భాగంగా మడుగులు, కట్ట గారెలు, సకినాలు, గవ్వలు, చెకోడీలు, గరిజలు, సత్తి పిండి, నువ్వుల పిండి, పల్లీల పిండి, పజ్జోన్న గడక, రాగి జావా, జొన్న రొట్టెలు, గోంగూర పచ్చడి, పెరుగు పులుసు,వెల్లుల్లి కారం, సల్ల చారు, సర్వ పిండి, పులిహోర, కారపూస మొదలగు వాటిని ప్రదర్శన చేయడం జరిగింది. మొదటగా ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణ రావు గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. తెలుగు భాషా దినోత్సవం ను పురస్కరించుకొని కాళోజి జీవిత చరిత్ర మీద పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం, తెలుగు ప్రతిభ పరీక్ష, శతక పద్యాల పోటీ, ఉపన్యాసం పోటీ నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కు కాళోజి చేసిన సేవలు, ఉద్యమం లో వారి పాత్ర వారి కవితల ద్వారా తెలంగాణ సమాజం ను ఉత్తేజ పరిచిన తీరు విద్యార్థుల కు వివరించడం జరిగింది. కాళోజి లా ప్రశ్నించే తత్వం విద్యార్థులు అలవార్చుకోవాలి అని ప్రధానోపాధ్యాయులు శ్రీ బందెల రాజు గారు కోరారు. ఇంకా కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు ఆగుర్తి సురేష్, లక్ష్మి కుమారి, సత్యనారాయణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భుక్య మంగమ్మ కుటుంబాన్ని పరామర్శించినా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ నాయకులు భూక్య మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, సోమవారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**కేసముద్రం ,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం తెలంగాణ ప్రజాకవి పుట్టుక నీది చావు నీది - బ్రతుకంతా దేశానిది అని నినదించిన కాలోజీ నారాయణ రావు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని, రాజకీయ, సామాజిక చైతన్యాల సమహారం, నిజాం అరాచక పాలనకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలమెత్తిన ప్రజాకవి కాలోజీ అన్నారు.తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంలో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించాడన్నారు. తెలంగాణ ప్రజల గోసే కాళోజి కవిత్వం అన్నారు. తెలంగాణ మండలికానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. కాళోజి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవాలని నిజంగా ఆయనకు మనం ఇచ్చే గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ వద్ద అన్నదాన కార్యక్రమం

**కౌడిపల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్:**



వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సోమవారం నాడు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద నందిని టెండర్స్ యజమాని రాగుల భూమయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ గణేష్ అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్ ఎమ్మెస్ స్టీల్, డిఎం నరేష్ రెడ్డి,యూత్ సభ్యులు నవీన్ హనుమంతు నిజాం నితిన్ కృష్ణ తదితరులు ఉన్నారు.